APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com
తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ ఆదివారం 21, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :25 పేజీలు : 04 వెల: 2-00/-

## మేఘాలయలో కీలక రహదారిని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి

- పశ్చిమ జైంటియా హిల్స్ జిల్లాకు మెరుగైన అనుసంధానం
- రూ.59 కోట్ల వ్యయంతో నిర్మాణం
- ప్రజలకు రవాణా, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం

మేఘాలయ, జూన్ 20 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మేఘాలయ రాష్ట్రంలోని



2లో



2లో

## కార్మికుల సమస్యలపై కవిత ఆగ్రహం

- డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వానికి నెల గడువు
- భూపాలపల్లిలో జెండా పండుగ కార్యక్రమం
- కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం

భూపాలపల్లి, జూన్ 20 : తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ ఖని-5 గని వద్ద కార్మికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా కార్మికులతో నేరుగా మాట్లాడిన ఆమె, డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం

## ముగిసిన మౌగ్లీ యువతి జీవన ప్రయాణం

2వ పేజీలో

- అనారోగ్యంతో తుది శ్వాస
- అడవి నుంచి సమాజంలోకి అడుగులు
- ఎందరికో స్ఫూర్తిగా

### నిలిచిన జీవితం

లక్నో, జూన్ 20 : ఉత్తరప్రదేశ్‌లో దశాబ్దం క్రితం అడవిలో గుర్తింపబడి దేశవ్యాప్తంగా సంచలనంగామారిన మారిన 'మౌగ్లీ యువతి' ఎహ్సాస్ జీవన ప్రయాణం విషాదాంతంగా



## యోగాను జీవన విధానంగా మార్చుకోవాలి

- యోగాంధ్ర పోటీల విజేతలకు బహుమతులు
- ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా అవసరం
- అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశేష గుర్తింపు

గుంటుపల్లి, జూన్ 20 : గుంటుపల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర--2026 పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. యోగా ఆరోగ్యకరమైన జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద యోగా అని అన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవితంలో




2లో

## కూటమి పాలన విజయాల ప్రచారానికి భారీ బైక్ ర్యాలీ



2లో

- నూజివీడులో 10 వేల బైకులతో శక్తి ప్రదర్శన
- రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం
- మంత్రి కొలుసు పార్థసారది

నూజివీడు, జూన్ 20 : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. "2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. సుమారు 10 వేల బైకులతో నిర్వహించిన ఈ ర్యాలీ నూజివీడు పట్టణంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గత రెండేళ్లలో వివిధ రంగాల్లో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళు తున్నామని పేర్కొన్నారు.



2లో

## బీసీలకు జగన్ ఒక్కరే నాయకుడు

- రజకుల ఆత్మీయ స▯మావేశంలో రమేష్ యాదవ్
- పదవుల కోసం కాదు.. జగన్ కోసం పనిచేస్తున్నాం
- కూటమిలో బీసీలకు స్పష్టమైన నాయకత్వం లేదని విమర్శ

అమరావతి, జూన్ 20 : వైఎస్సార్‌సీపీలో ఏ బీసీ నాయకుడు లేదా కార్యకర్త కూడా పదవుల కోసం పని చేయడం లేదని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే లక్ష్యంతో అందరూ

# ప్రతి ఇంటికీ యోగా చేరవేస్తాం

- యోగాంధ్రకు బాబా రామ్‌దేవ్ సహకారం
- అమరావతిని ఆరోగ్య-ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం
- సంస్కృతి, సాంకేతికత సమన్వయమే లక్ష్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, జూన్ 20 : రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ యోగాను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఉండవల్లి గుహల వద్ద నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జాతీయ



2వ పేజీలో

## తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది

2వ పేజీలో

- 31 కంపార్టుమెంట్లు నిండిన క్యూలైన్లు
- 24 గంటల్లో సర్వదర్శనం
- హుండీ ఆదాయం రూ.3.58 కోట్లు



## వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుటుంబానికి జగన్ ఆర్థిక సాయం

2లో

- శరత్‌బాబు కుటుంబానికి రూ.3 లక్షల చెక్కు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్
- పార్టీ అండగా ఉంటుందని భరోసా

పార్వతీపురం, జూన్ 20 : ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షుడు నంగిరెడ్డి శరత్‌బాబు కుటుంబానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. శరత్‌బాబు మృతి విషయం తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జగన్, ఇచ్చిన మాట ప్రకారం రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని పంపించారు.



## నీట్ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- జిల్లాలో 10 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 3,148 మంది అభ్యర్థులు హాజరు
- అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు

3లో

కడప, జూన్ 20 : జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న నీట్--2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా పోలీసు అధికారి షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు



## ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం



అనంతపురం, జూన్ 20 అనంత సూర్య : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ అధినేత్రి నారా భువనేశ్వరి, మత్స్యకారుల ముద్దుబిడ్డ, మంత్రి కొల్లు రవీంద్ర పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద రోగుల బంధువులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆసుపత్రికి వచ్చే పేద రోగులు, వారి వెంట వచ్చే సహాయకులు ఆకలితో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ అన్న వితరణ చేసినట్లు తెలుగుదేశం సీనియర్ నాయకులు మేకా చంద్రబాబు, బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టీడీపీ యువ నాయకులు జశ్వంత్ వ్యాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దూరప్రాంతాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు ఈ అన్నదానం ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు. నారా భువనేశ్వరి ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, ఆమె స్ఫూర్తితోనే తాము ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వ్యాపారవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఎందరికో ఆదర్శంగా నిలిచిన నారా భువనేశ్వరి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ నాగభూషణం, 24వ డివిజన్ యనిట్ ఇన్‌చార్జ్ బెస్త అశోక్ కుమార్, జనసేన 24వ డివిజన్ ఇన్‌ఛార్జ్ దిలీప్ కుమార్, బెస్త సూర్యనారాయణ, బెస్త రాజు, బెస్త నారాయణస్వామి, బెస్త ఆనంద్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ నిధులు జమ.

**- రైతులకు అండగా కూటమి ప్రభుత్వం**
**- వడ్డే సిమెంట్ పోలన్న**

అనంతపురం, జూన్ 20 అనంత సూర్య : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి



ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తి చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. పీఎం కిసాన్ -- అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల ఖాతాల్లో రూ. 3,125 కోట్ల నిధులను నేరుగా జమ చేయడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి వర్గానికి న్యాయం చేస్తోందన్నారు. ముఖ్యంగా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పీఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ నిధులను అందిస్తూ డబుల్ సర్కార్ ద్వారా రైతులకు మరింత భరోసా కల్పిస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా రైతుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వమేనని వడ్డే సిమెంట్ పోలన్న స్పష్టం చేశారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



**- 1950నాటి రాష్ట్రపతి ఉత్వర్వులను రద్దుపరచాలి**
**- రాజ్యాంగ స్ఫూర్తికి సుప్రీం కోర్టు తీర్పును పునఃసమీక్షించాలి**
**- 24న ఎన్జీవో హోమ్ లో రౌండ్ టేబుల్ సమావేశం**
**- వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్**

అనంతపురం, జూన్ 20 అనంత సూర్య : ఎస్సీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించడం వల్ల వారికున్న ఎస్సీ హోదా గుర్తింపు రద్దు అవుతుందని భారత అత్యున్నత న్యాయ-స్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని తెలియజేశారు. దేశంలో అన్ని కులల్లో కొంతమంది క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. అందులో ఓసి బీసీ కులాలు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారి కుల హోదా రద్దు లేదు, కేవలం దళితులు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారి కులహోదా రద్దు అనేది కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్రలో భాగమే అని భావిస్తున్నామన్నారు. దళితులకు రిజర్వేషన్లు రాజ్యాధికారంకు దూరం చేయడమే కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర పడుతున్న విధాన్నాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కుట్రను బగ్నం చేసే విధంగా 1956లో సిక్కులు 1990లో బౌద్ధులు పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగింది. అదే తరహాలో దళిత క్రైస్తవులు ఐక్యంతో పోరాటం చేసి సాధించుకోవాల్సిన అవసరం ఉంది. కావున జూన్ 24తేదీన అనంతపురం పట్టణంలోని ఎన్జీవో హోమ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి మేధావులు, దళిత క్రైస్తవులు, ప్రజా కుల సంఘాలు, వామపక్ష పార్టీలు లౌకిక వాధులందరు హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షులు హెచ్ .అక్కులప్ప యువజన నాయకులు సురేష్, ధనుంజయ నాగార్జున, రవి తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో విశ్వం విజయదుందుబి



**- 69 మంది విద్యార్థులతో రాష్ట్రంలో మరోసారి సత్తా చాటిన విశ్వం**

అనంతపురం జూన్ 20 అనంత సూర్య : జాతీయ స్థాయిలో 2026--2027 విద్యా సంవత్సరానికి నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు మరోసారి తమ అసాధారణ ప్రతిభను చాటుతూ ఘన విజయాన్ని నమోదు చేశారు. ఇప్పటికే విడుదలైన ప్రథమ, ద్వితీయ జాబితాలతో పాటు తాజాగా విడుదలైన మూడవ జాబితా ఫలితాల్లోనూ విశ్వం విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఎంపికై సంస్థ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి చేర్చారు. ఈ రోజు విడుదలైన మూడవ జాబితాలో పద్మిని, చైతన్య నాయక్, ఇందు, బద్రీనాథ్, శాంతికుమారి, గోమతి, హర్ష, నవనీష్, భావన, సుహాన్ తదితరులు నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి అర్హత సాధించారు. వీరితో పాటు ప్రథమ, ద్వితీయ జాబితాల్లో కే. గీతిక, సి. కార్తీక్ శ్రీహాన్ రెడ్డి, పి. నిశాంత్, సి. హేమతేజ, హెచ్. అనన్య, ఎం. భావదీష్, ఆర్. నికోలస్ ఫ్రాంక్లిన్, కే. సిద్ధార్థ, బి. సాయి అభిరామ్, బి. హనీశ్రీ, ఎస్.ఎం. ఇలియాస్, కే. సాయి కృష్ణ, లిఖిత, జోషిక, శ్రావ్య, రిచిత, ప్రవీణ్, గగన్ హర్ష, గణేశ్, హర్షిత, తనుష, కావ్య, అస్మా, వరుణ్ సందేశ్, చరితార్థ, ప్రీతం, తేజస్వి, శ్రీదేవి తదితరులతో కలిపి మొత్తం 69 మంది విశ్వం విద్యార్థులు 2026 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి ఎంపికైనట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 36 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ తదితర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విశ్వం విద్యా సంస్థలు ప్రత్యేక శిక్షణ అందిస్తూ వేలాది మంది విద్యార్థులను ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశింపజేస్తున్నాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, శాస్త్రీయ ప్రణాళికతో కూడిన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ప్రత్యేక పరీక్షా విధానం, నిరంతర మూల్యాంకన పద్ధతులు, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలే విశ్వం విజయాలకు ప్రధాన కారణాలని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షల్లో వరుసగా సాధిస్తున్న ఈ విజయాలు సంస్థ నాణ్యమైన శిక్షణకు నిదర్శనమని పేర్కొంటూ, విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. 2026--2027 విద్యా సంవత్సరానికి నవోదయ, సైనిక్, ఇతర రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ పొందదలచిన విద్యార్థుల తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం 8688888802, 9399976999 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# రజకులంతా ఏకతాటపై నిలబడదాం.




**- రజకుల అభివృద్ధి సంక్షేమం వైసీపీ తోనే సాధ్యం**
**- వైసిపి రజిక ఆత్మీయ సమావేశంలో సీఈసీ సభ్యులు మీసాల రంగన్న**

అనంతపురం, జూన్ 20 అనంత సూర్య : వెనుకబడిన రజక కులస్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం అందరూ ఏకతాటిపై నిలబడి ముందుకు సాగాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు మీసాల రంగన్న పిలుపునిచ్చారు. శనివారం తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో రజక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కాశయ్య, సి ఈ సి సభ్యులు మీసాల రంగన్న, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్, అన్ని జిల్లాల రజక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఇసి సభ్యులు మీసాల రంగన్న మాట్లాడుతూ.. వెనుకబడిన రజక కులస్తుల అభివృద్ధి సంక్షేమం రాజకీయ ప్రాధాన్యత కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి ఒక తాటిపై నిలబడి గతంలో జరిగినటువంటి తప్పులను సరిదిద్దుకుని భవిష్యత్తులో మన కులాల యొక్క నాయకత్వాన్ని క్రియాశీలకంగా పెంచుకుంటూ ఒక నిర్మాణాత్మకమైన పాత్రను పోషించుకుంటూ రజకుల సంక్షేమం కోసం అందరం కలిసి పనిచేయాలని సూచించారు. యు-ువతను ప్రోత్సహిస్తూ, సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. రజకుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతూ నిర్మాణాత్మక పాత్ర పోషిద్దామని మీసాల రంగన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనాల హరి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులు, రజక విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవు








**♦ ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**
**♦ ప్రతి సమస్యని సీరియస్ గా తీసుకోవాలన్న ఎమ్మెల్యే సునీత**

జూన్ 20 అనంత సూర్య న్యూస్ : అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా లేకపోతే చర్యలు తప్పవని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని 2అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. వంటగది, భోజన ఏర్పాట్లు, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులు ఎంత మంది ఉన్నారు.. ఎంత మంది హాజరవుతున్నారు.. వారికందించే ఆహారం క్రమం తప్పకుండా ఇస్తున్నారా లేదా వంటి అంశాలను కూడా తెలుసుకున్నారు. అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే లో కూడా పాల్గొని.. పిల్లలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించి, భోజనం తినిపించారు. అలాగే ఎమ్మెల్యే సునీత కూడా పిల్లలతో పాటు భోజనం చేశారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యల గురించి ఆరా తీయగా.. ప్రహరీ గోడ లేక పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇక్కడ రెండు అంగన్వాడి కేంద్రాలతో పాటు గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ అన్నీ పక్క పక్కనే నిర్మించడం వలన ఇబ్బంది తలెత్తుతోందన్నది గమనించారు. వెంటనే మండల అధికారులను, ఇంజనీర్లను పిలిపించి ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంత నిధులు అవసరం కావచ్చని అడిగారు. దీనికి సుమారు 10లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మించవచ్చని అధికారులు తెలిపారు. వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆరోగ్యం, వారికి పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. ఇలాంటి సమయంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సరిగా ఉండాలన్నారు. ఎక్కడైనా ఒక తప్పు చేసినా..ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. ఇలాంటి వాటిని సహించబోమన్నారు. ప్రతి సమస్యను సీరియస్ గా తీసుకోవాలి : ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను అధికారులు సీరియస్ గా తీసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే సునీతతో చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను ఓపిగ్గా వింటూ.. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ఇందులో ప్రధానంగా భూ సమస్యలు, పింఛన్లు, వ్యవసాయ పరికరాలు కావాలని, ఉద్యోగాలు, పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం అర్జీలు ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను సీరియస్ గా తీసుకుని వాటిని నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. సాధ్యమయ్యే సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అలాగే పదే పదే ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు..

